MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక



ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 105 | ఆదివారం 26 జూలై 2026 | పేజీలు : 4 | వెల : 3/-

బాలకృష్ణను పరామర్శించిన సీఎం చంద్రబాబు

(అంకుశం, హైదరాబాద్, జూలై 26): సినీనటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదివారం పరామర్శించారు. ఇటీవల సినిమా షూటింగ్‌లో గాయపడి హైదరాబాద్‌లోని ఏఐజీ ఆసుపత్రిలో బాలకృష్ణ చికిత్స పొందుతున్నారు. సీఎం చంద్రబాబు ఏఐజీ ఆసుపత్రికి వెళ్లి బాలకృష్ణను పరామర్శించారు.

కోటయ్యకు సీఎం చంద్రబాబు నివాళి

(అంకుశం, అమరావతి, జూలై 26):

ప్రముఖ స్వాతంత్ర సమర యోధుడు, మాజీ ఎంపీ, చేనేత హక్కుల కోసం పోరాడిన ప్రగడ కోటయ్య జయంతి సందర్భంగా ఆదివారం సీఎం చంద్రబాబు ఘన నివాళి అర్పించారు. గుంటూరు జిల్లా నిడుబ్రోలు గ్రామంలో నిరుపేద కుటుంబంలో జన్మించిన కోటయ్య కోట్లాది మంది చేనేత కార్మికులకు ఆరాధ్యుడు అయ్యారని పేర్కొన్నారు. ఆయన జయంతి సందర్భంగా ఆ చేనేత రంగ పితామహుడికి ఘన నివాళి అని అన్నారు.

24 గంటల్లో తీవ్ర వాయుగుండం

సముద్రంలోకి వేటకు వెళ్లరాదని అధికారుల ఆదేశం

(అంకుశం, అమరావతి, జూలై 26):

వాయువ్య బంగాళాఖాతం, దానికి ఆనుకుని ఉన్న ఉత్తర ఒడిశా--పశ్చిమ బెంగాల్ తీర ప్రాంతాలపై నిన్న ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా బలపడిందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ఇది వాయువ్య దిశగా కదులుతూ, రాబోయే 24 గంటల్లో తీవ్ర వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని తెలిపారు. సోమవారం మధ్యాహ్నం లోపు పారాదీప్ -- సాగర్ ద్వీపాల మధ్య ఉత్తర ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీరాలను దాటే అవకాశం ఉందన్నారు. దీని ప్రభావంతో ఉత్తరాంధ్ర తీరం వెంబడి గంటకు 55--65 కిమీ వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సముద్రం అలజడిగా ఉండి, అలలు ఎగసిపడే సూచనలు ఉన్నాయన్నారు. ఏడు మీటర్ల కంటే తక్కువ వెడల్పు ఉన్న పడవలు ఉపయోగించడం సురక్షితం కాదని సూచించారు. మత్స్యకారులు బుధవారం వరకు సముద్రంలో వేటకు వెళ్ళరాదని హెచ్చరించారు.

చిన్నారికి జీవం పోసిన మంత్రి సత్యకుమార్

-- ఎన్టీఆర్ వైద్య సేవ కింద రూ.1.37 లక్షల ఉచిత వైద్యానికి ఆదేశాలు

-- ఇండో -- అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్‌లో బాలికకు మంత్రి పరామర్శ

(అంకుశం, హైదరాబాద్, జూలై 26): అన్నమయ్య జిల్లా ములకలచెరువుకు చెందిన ఆరేళ్ల చిన్నారి ఎస్. చంద్రిక చికిత్స విషయంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మొదటి నుంచే ప్రత్యేక చొరవ చూపుతున్నారు. ఈ క్రమంలోనే హైద్రాబాద్ లోని బసవ తారకం ఇండో అమెరికన్ హాస్పిటల్లో చేరిన బాలికను ఆదివారం పరామర్శించి తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు. చంద్రికకు రెండు రోజుల్లో శస్త్ర చికిత్స ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున జరగనుంది. ఈ నెల 4న చిన్నారి ఆరోగ్య పరిస్థితిపై సమాచారం అందిన వెంటనే వైద్య, ఆరోగ్య శాఖ అధికారులను అప్రమత్తం చేసిన మంత్రి.. చిన్నపిల్లల వైద్య నిపుణులు, నేత్ర వైద్యులు తదితరులతో కూడిన బందాన్ని నేరుగా ఆమె ఇంటికి పంపించి పరీక్షలు నిర్వహింపజేశారు. బాలిక లక్షణాలు, కుటుంబ వైద్య చరిత్రను పరిశీలించిన వైద్యులు ప్రాథమికంగా జెరోడెర్మా పిగ్మెంటోసమ్ అనే అరుదైన జన్యుపరమైన వ్యాధి అయి ఉండొచ్చని అభిప్రాయపడటంతో, మంత్రి ఆదేశాల మేరకు ప్రత్యేక అంబులెన్స్‌లో వెంటనే తిరుపతి రూయా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చిన్నారి చికిత్సకు తక్షణ అవసరం కింద డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ ద్వారా రూ.1,37,339 విలువైన వైద్యాన్ని పూర్తిగా ఉచితంగా అందించాలని హైదరాబాద్ జిల్లా కోఆర్డినేటర్ రంగాస్వామిని ఆదేశించారు.

త్వరలో ఆప్కో ఎన్నికలు

నేతన్నల సంక్షేమమే లక్ష్యంగా కూటమి పాలన

ప్రగడ కోటయ్య స్ఫూర్తితో చేనేత రంగ అభివృద్ధి

చేనేతలకు ఎప్పుడూ సీఎం చంద్రబాబు పాలన స్వర్ణయుగమే

చేనేతలను మోసగించిన జగన్

రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత

(అంకుశం, చీరాల, జూలై 26):

త్వరలో చేనేత సహకార సంఘాలతో పాటు ఆప్కో ఎన్నికలు కూడా నిర్వహించనున్నట్లు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ప్రకటించారు. అర్హులైన నేతన్నలందరికీ నేతన్న సేవలో పథకం కింద రూ.25 వేల ఆర్థిక సాయం అందించనున్నామన్నారు. నేతన్నల సంక్షేమానికి సీఎం చంద్రబాబునాయుడు నేతత్వంలోని కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. సీఎం చంద్రబాబు పాలన ఎప్పుడూ చేనేతలకు స్వర్ణయుగమేనన్నారు. గత వైసీపీ ప్రభుత్వం అనర్హులకు కూడా నేతన్న నేస్తం పేరుతో ఆర్థిక సాయమందించిందని విమర్శించారు. ప్రజాబంధు ప్రగడ కోటయ్య జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తూ... ఆయన చేనేత రంగానికి చేసిన సేవలను భావితరాలకు తెలియజేస్తోందన్నారు. చీరాలలోని పద్మశాలీ కల్యాణ మండపంలో ప్రగడ కోటయ్య రాష్ట్ర స్థాయి జయంతి వేడుకులను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య, ఎమ్మెల్సీ పోతుల సునీత, రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా, కమిషనర్ రేఖారాణి, బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ తో కలిసి మంత్రి సవిత పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో చేనేత రంగ అభివద్ధికి ప్రజాబంధు ప్రగడ కోటయ్య చేసిన సేవలు మంత్రి సవిత గుర్తు చేశారు. నేతన్నల సమస్యల పరిష్కారానికి ప్రగడ కోటయ్య తుది శ్వాస విడిచేవరకూ పోరాడారన్నారు. ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీ, రాజ్యసభ సభ్యునిగా చట్టసభల్లో చేనేతల వాణిని వినిపించారన్నారు. నాలుగు చేనేత సత్యాగ్రహాలను నిర్వహించిన పోరాట యోధుడని కొనియాడారు. ఆనాటి ప్రధాని జవహర్ నెహ్రూతో చీరాల స్పిన్నింగ్ మిల్లుకు - మిగతా2లో

చేనేత రంగంలో విశిష్ట సేవలు అందించిన ప్రగడ కోటయ్య

అంకుశం న్యూస్ ధర్మవరం జూలై 26 కీర్తిశేషులు శ్రీ ప్రగడ కోటయ్య గారి 111వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహణ కార్యక్రమం లో ఆదివారం శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో నేడు (26-07-2026) కీర్తిశేషులు శ్రీ ప్రగడ కోటయ్య గారి 111వ జయంతి ఉత్సవాలను జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్ఓ) శ్రీ కొండయ్య, రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్‌డీఓ) శ్రీమతి సువర్ణ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ) ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ నరసయ్య, సహాయ సంచాలకులు శ్రీ బి. రామకృష్ణ, జిల్లా ట్రెజరీ అధికారి శ్రీ నాగరాజు రావు, చేనేత శాఖ అధికారులు, చేనేత కార్మికులు, నేత కళాకారులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు కీర్తిశేషులు శ్రీ ప్రగడ కోటయ్య గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సభలో ప్రసంగించిన అధికారులు శ్రీ ప్రగడ కోటయ్య గారు భారత స్వాతంత్ర్య సమరంలో విశేష పాత్ర పోషించిన మహనీయులలో ఒకరని పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఆయన ప్రదర్శించిన త్యాగనిరతి, ధైర్యసాహసాలు, దేశభక్తి భావం నేటి తరానికి ఆదర్శప్రాయమని కొనియాడారు. స్వాతంత్ర్యం అనంతరం కూడా సమాజ శ్రేయస్సు, ప్రజా సంక్షేమం, సామాజిక సమానత్వం కోసం నిరంతరం కృషి చేశారని తెలిపారు. ముఖ్యంగా చేనేత రంగ అభివృద్ధికి, నేత కార్మికుల సంక్షేమానికి శ్రీ ప్రగడ కోటయ్య గారు చేసిన సేవలు చిరస్మరణీయమని వారు పేర్కొన్నారు. చేనేత కార్మికుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, వారి జీవనోపాధి మెరుగుపడేలా అనేక చర్యలు చేపట్టేందుకు కృషి చేశారని వివరించారు. గ్రామీణాభివృద్ధి, స్వయం ఉపాధి, స్వదేశీ వస్త్రాల ప్రోత్సాహం, సామాజిక న్యాయం వంటి అంశాల్లో

ఆయన అందించిన సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. నిజాయితీ, సేవాభావం, అంకితభావం, క్రమశిక్షణ, దేశభక్తి వంటి విలువలను ఆచరణలో చూపిన మహనీయుడు శ్రీ ప్రగడ కోటయ్య గారని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ అనుసరించి సమాజ సేవకు అంకితమవ్వాలని అధికారులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చేనేత రంగంలో విశిష్ట సేవలు అందించిన జాతీయ అవార్డు గ్రహీత శ్రీ నాగరాజు గారిని ఘనంగా సన్మానించారు. అలాగే చేనేత రంగ అభివృద్ధికి విశేష కృషి చేసిన శ్రీ చౌడప్ప, శ్రీ మార్కండేయ, శ్రీ అల్లాబక్స్, శ్రీ దాసరి శ్రీనివాసులు గార్లను శాలువా, జ్ఞాపికలతో సత్కరించి వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పాల్గొన్న చేనేత కార్మికులు, నేత కళాకారులు శ్రీ ప్రగడ కోటయ్య గారి సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను కొనసాగిస్తూ చేనేత రంగ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, చేనేత సహకార సంఘాల ప్రతినిధులు, నేత కళాకారులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొని శ్రీ ప్రగడ కోటయ్య గారికి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

29 నుంచి 45కు పెరగనున్న సిటీ అసెంబ్లీ సీట్లు

హైదరాబాద్ : తెలంగాణలో నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ అమల్లోకి వస్తే రాష్ట్ర రాజకీయ ముఖచిత్రం సమూలంగా మారిపోనుంది. ప్రస్తుతం ఉన్న 119 శాసనసభ స్థానాల సంఖ్య ఏకంగా 179 వరకు పెరిగే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. రాజ్యాంగ నిబంధనలు, జనాభా లెక్కల ప్రాతిపదికన ప్రతి నియోజకవర్గానికి సగటున 1.95 లక్షల జనాభాను ప్రామాణికంగా తీసుకుంటే.. ఈ ప్రక్రియలో అత్యధికంగా లబ్ధి పొందేది, సీట్లను అదనంగా సాధించుకునేది గ్రేటర్ హైదరాబాద్, దాని చుట్టుపక్కల ఉండే మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాలే కానున్నాయి. ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ ఐటీ, రియల్ ఎస్టేట్ రంగాలు విపరీతంగా విస్తరించడం వల్ల గ్రామీణ ప్రాంతాలు, ఇతర జిల్లాల నుంచి నగరానికి వలసలు విపరీతంగా పెరిగాయి. ఫలితంగా పటాన్‌చెరు, శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, ఎల్బీనగర్, రాజేంద్రనగర్, కుత్బుల్లాపూర్ వంటి నియోజకవర్గాల్లో ఓటర్ల సంఖ్య ఆరు నుంచి ఏడు లక్షలు దాటిపోయింది. మిగతా జిల్లాల్లోని ఒక సాధారణ నియోజకవర్గంలో 2 నుంచి 2.5 లక్షల ఓటర్లు ఉంటే, హైదరాబాద్ అర్బన్ కారిడార్‌లోని ఒక్కో స్థానంలో ముగ్గురు ఎమ్మెల్యేలు ఉండాల్సినంత జనాభా కేంద్రీకృతమైంది. ఈ వ్యత్యాసాన్ని సరిదిద్దడమే డిలిమిటేషన్ ప్రధాన లక్ష్యం కానుంది.అంచనాల ప్రకారం.. హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాల ఉమ్మడి అసెంబ్లీ స్థానాల సంఖ్య ప్రస్తుతం ఉన్న 29 నుంచి ఏకంగా 45కిపైగా పెరిగే అవకాశముంది. పటాన్‌చెరు, శేరిలింగంపల్లి, మేడ్చల్, కూకట్‌పల్లి, మహేశ్వరం వంటి అతిపెద్ద నియోజకవర్గాలను రెండు లేదా మూడు కొత్త సీట్లుగా విభజిస్తారు. దీనివల్ల కేవలం గ్రేటర్ హైదరాబాద్, దాని చుట్టుపక్కల అర్బన్ పరిధిలోనే దాదాపు 16 నుంచి 20 కొత్త అసెంబ్లీ స్థానాలు పుట్టుకొస్తాయి. అంటే, రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి రావాలన్నా గ్రామీణ ప్రాంతాల కంటే ఈ గ్రేటర్ బెల్ట్ సీట్లే అత్యంత కీలకం కానున్నాయి.ఈ స్థానాల పెంపు ఏ పార్టీకి రాజకీయంగా అడ్వాంటేజ్ ఇస్తుందనేది ఇప్పుడు అసలు సిసలైన చర్చ. నగర ఓటర్లలో మధ్యతరగతి, ఐటీ ఉద్యోగులు,



ఆంధ్రా మూలాలున్న సెటిలర్లు, ఉత్తరాది వలసదారులు ఎక్కువగా ఉంటారు. చారిత్రాత్మకంగా గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు మైగ్రెన్ట్స్ ఎక్కువగా ఉన్న నియోజకవర్గాల్లో బిజెపి , బిఆర్ఎస్ పార్టీలకు బలమైన ఓటు బ్యాంక్ ఉంది. డిలిమిటేషన్ వల్ల నగర సీట్లు పెరిగితే అర్బన్ క్లాస్, సెటిలర్ ఓటర్ల ప్రభావం మరింత పెరిగి బీజేపీ, బీఆర్ఎస్‌లకు కలిసివచ్చే అవకాశాలు ఎక్కువ . మరోవైపు, కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం గ్రామీణ తెలంగాణలో అత్యంత బలంగా ఉండి, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో తక్కువ స్థానాలను కలిగి ఉంది. కాబట్టి అర్బన్ సీట్లు భారీగా పెరిగితే కాంగ్రెస్ తన రాజకీయ వ్యూహాన్ని మార్చుకోవాల్సి వస్తుంది. కాంగ్రెస్ గ్రామీణ ఓటు బ్యాంకును మాత్రమే నమ్ముకుంటే సరిపోదని, నగర నియోజకవర్గాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఈ కొత్త సమీకరణాలు స్పష్టం చేస్తున్నాయి. రూరల్ నియోజకవర్గాల్లో కూడా జనాభా ప్రకారం కొత్త స్థానాలు ఏర్పడతాయి కాబట్టి అక్కడ తులనాత్మకంగా కాంగ్రెస్‌కు పట్టు సాధించే వెసులు బాటు కూడా ఉంటుంది.రాబోయే డిలిమిటేషన్ తెలంగాణ పొలిటికల్ పవర్ సెంటర్‌ను రూరల్ కారిడార్ నుంచి అర్బన్ కారిడార్‌కు మళ్లించబోతోంది. ఏ పార్టీ అయితే గ్రేటర్ హైదరాబాద్ విస్తరిస్తున్న నూతన నియోజకవర్గాల్లో పట్టు సాధిస్తుందో, ఆ పార్టీకే రాష్ట్రంలో అధికార పీఠం దక్కే అవకా శాలు మెరుగ్గా ఉంటాయి. సామాజిక సమీకరణాలు, వలస దారుల ప్రభావం, ఐటీ-రియల్ ఎస్టేట్ రంగాల విస్తరణే రేపటి తెలంగాణ రాజకీయ భవిష్యత్తును నిర్ణయించబోతున్నాయి.

భారీగా పెరగనున్న ఆస్తి పన్ను...

హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలోని భవనాలు, స్థలాల యజమానులకు ప్రభుత్వం బిగ్ షాక్ ఇచ్చేందుకు సిద్ధమైంది. ఇప్పటి వరకు కొనసాగుతున్న ఆస్తిపన్ను అసెస్మెంట్ విధానంలో మార్పులు తీసుకువస్తూ పాలకవర్గం సంచలన నిర్ణయం తీసుకుంది. ఇకపై సాంప్రదాయ అద్దె ప్రాతిపదికన కాకుండా.. మార్కెట్ రేట్లకు అనుగుణంగా పన్నులు వసూలు చేసేందుకు వీలుగా కొత్త బిల్లును సిద్ధం చేసింది. ఈ ప్రతిపాదిత నిబంధనలు అమల్లోకి వస్తే.. పట్టణ ప్రాంతాల్లో నివాస, వాణిజ్య ఆస్తులపై పన్ను భారం ఊహించని రీతిలో పెరగనుంది. హైదరాబాద్ నగరంలోని ఇళ్ల, వాణిజ్య సముదాయాల యజమానులపై ఆర్థిక భారం పెరగనుంది. దశాబ్దాలుగా అమల్లో ఉన్న వార్షిక అద్దె విలువ విధానానికి స్వస్తి పలికి.. దానికి బదులుగా క్యాపిటల్ విలువ ఆధారంగా ఆస్తి పన్నును నిర్ణయించేందుకు ప్రభుత్వం సమగ్ర అర్బన్ రిఫార్మ్స్ (సీయూఆర్ఈ) ముసాయిదా బిల్లులో ప్రతిపాదనలు రూపొందించింది. ఈ నూతన సంస్కరణల వల్ల నగర పరిధిలోని నివాసాల యజమానులతో పాటు వాణిజ్య సముదాయాల యజమానులపై పన్ను భారం పెరిగే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.కొత్తగా తీసుకురానున్న

'క్యూర్' ముసాయిదా బిల్లు ప్రకారం.. ఆస్తిపన్ను లెక్కించడానికి రిజిస్ట్రేషన్ శాఖ నిర్ణయించే భూమి, భవనాల క్యాపిటల్ విలువనే ప్రధాన ప్రాతిపదికగా తీసుకోనున్నారు. సాధారణంగా రియల్ ఎస్టేట్ రంగానికి అనుగుణంగా మార్కెట్లో భూముల ధరలు, భవనాల విలువలు ప్రతి సంవత్సరం పెరుగుతూనే ఉంటాయి. దీనివల్ల పన్ను శాతాన్ని ప్రభుత్వం ప్రత్యేకంగా పెంచకపోయినా, భూముల మార్కెట్ విలువ పెరగడం వల్ల ఆస్తి పన్ను కూడా ప్రతి ఏటా ఆటోమేటిక్‌గా పెరుగుతూ పోతుంది.ఈ కొత్త ముసాయిదా చట్టంలో ఆస్తుల రకాన్ని బట్టి పన్ను శాతాలను ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ణయించింది. ఇళ్లకు సంబంధించి క్యాపిటల్ విలువపై 0.10 శాతం నుంచి 0.50 శాతం వరకు పన్ను స్లాబ్‌లను వర్తింపజేయాలని ప్రతిపాదించారు. వ్యాపార, వాణిజ్య సముదాయాలు, దుకాణాలకు సంబంధించి క్యాపిటల్ విలువలో 0.20 శాతం నుంచి గరిష్టంగా 2.00 శాతం వరకు పన్ను స్లాబ్‌లను విధించనున్నట్లు స్పష్టం చేశారు.ఈ ప్రతిపాదిత విధానం పూర్తిస్థాయిలో అమల్లోకి వస్తే నగరంలో ఆస్తులు ఉన్న వారిపై ఆర్థికంగా ప్రభావం పడే అవకాశం ఉంది. పెరుగుతున్న భూముల రేట్లకు అనుగుణంగా ఏటా పన్ను పెరిగే నిబంధన ఉండటంతో.. భవిష్యత్తులో పన్ను భారం మరింత పెరగనుందని స్పష్టం అవుతోంది. అది జరిగితే యజమానులు తమపై పడే పన్ను భారాన్ని అద్దెలు పెంచడం ద్వారా పూడ్చుకోవడానికి ప్రయత్నిస్తారు. దీని వల్ల అంతిమంగా భారం అద్దెదారులపైనే పడే అవకాశం ఉంటుంది.

శేషవాహనంపై దివ్య మంగళస్వరూపంలో భక్తులను కటాక్షించిన శ్రీ సౌమ్యనాథస్వామివారు

ఐదో రోజు బ్రహ్మోత్సవాల్లో ఆధ్యాత్మిక వైభవంగా శేషవాహన సేవ

అంకుశం న్యూస్ తిరుపతి జూలై 26 నందలూరులోని శ్రీ సౌమ్యనాథ స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదో రోజైన ఆదివారం ఉదయం శ్రీ సౌమ్యనాథస్వామివారు శేష వాహనంపై దివ్య మంగళస్వరూపంలో భక్తులకు దర్శనమిచ్చి అనుగ్రహించారు. ఆదిశేషునిపై కొలువై జగత్పాలకుడైన శ్రీమహావిష్ణువు దివ్యరూపాన్ని ప్రతి బింబించేలా అలంకరించిన స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. "గోవింద... గోవింద..." నామస్మరణలు, చెక్కభజనలు, కోలాటాలు, మంగళవాయిద్యాల నడుమ సాగిన వాహనసేవ ఆలయ పరిసరాలను భక్తిరసపూరితంగా మార్చింది. అడుగడుగునా భక్తులు కర్పూరహారతులు సమర్పించి స్వామివారి దివ్య కటాక్షాన్ని పొందారు.బ్రహ్మోత్సవాల్లో భాగంగా జూలై 27వ తేదీ సోమవారం ఉదయం సూర్యప్రభ వాహనంపై, రాత్రి చంద్రప్రభ వాహనంపై శ్రీ సౌమ్యనాథస్వామివారు భక్తులకు దివ్య దర్శనం ఇవ్వనున్నారు. ఈ వాహనసేవలో ఆలయ ఏఈవో రవి, సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ దిలీప్, ఆలయ అర్చకులు, అధికారులు, సేవకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ధర్మవరం కొత్త పేట మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన!

అంకుశం న్యూస్ ధర్మవరం జూలై 26 ఆదివారం ధర్మవరం యువర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన మెగా వైద్య శిబిరంలో 300 మంది ప్రజలకు పరీక్షలు నిర్వహించి తగిన సలహాలు సూచనలు మరియు ఉచిత మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ డాక్టర్లు డాక్టర్ జె.భానుకిరణ్, డాక్టర్ ముంతా మాధవి, డాక్టర్ వీరభద్రయ్య, డాక్టర్ కొండయ్య, డాక్టర్ సుభాష్ చంద్రబోస్, డాక్టర్ చౌటిపల్లి అభిషేక్, డాక్టర్ అపర్ణ, డాక్టర్ మనోజ్ కుమార్, డాక్టర్ బి. వి. సుబ్బారావు,ఒప్తాలమిక్ అసిస్టెంట్ సికిందర్ పాల్గొన్నారు. యువర్స్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ శిలా నాగేంద్ర, సెక్రటరీ జయరాం, ట్రెజరర్ వెంకట నాగర్జున, పి ఆర్ ఓ రాధాకృష్ణ, క్యాంపు చైర్మన్ షేక్ చాంద్ భాష, పోలా ప్రభాకర్, ఓవి ప్రసాద్, గర్రె రమేష్ బాబు, సి.కె రామాంజనేయులు, కళ్యాణ్, కృష్ణమూర్తి, సుంకు సుకుమార్, మోహన్, బండి నాగేంద్ర, కోటేశ్వరరావు మరియు ధర్మవరం కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సభ్యులు ప్రెసిడెంట్ బద్రీనాథ్, శ్రీనివాసులు, పవన్ కుమార్, శివశంకర్ రెడ్డి తదితరులు పాల్గొని సేవలు అందించారు. ధర్మవరం లో ఇలాంటి మెగా వైద్య శిబిరాలు అప్పుడప్పుడు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరారు.

కురుగుంట కస్తూర్బా కళాశాల నూతన భవనాల ప్రారంభోత్సవం

ఎమ్మెల్యే పరిటాల సునీత

రూ.1.60కోట్ల నిధులతో జూనియర్ కళాశాల నూతన భవనాల నిర్మాణం

కస్తూరిబా కళాశాలకు 50వేల విరాళం

అంకుశం న్యూస్ అనంతపురం జూలై 26 కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో చేరేందుకు విద్యార్థులు పోటీ పడే పరిస్థితి వచ్చిందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం రూరల్ పరిధిలోని కురుగుంట గ్రామ సమీపంలో కస్తూరీబా గాంధీ బాలికల జూనియర్ కళాశాల నూతన భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. కళాశాలకు వచ్చిన ఎమ్మెల్యే సునీతకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు.1కోటి 60లక్షల ఏ.డబ్ల్యు.పి నిధులతో నిర్మించిన కళాశాల నూతన భవనాలను ప్రారంభించారు. అనంతరం తరగతి గదులు, టాయిలెట్స్, కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ లాబ్ ను పరిశీలించారు. విద్యార్థినులతో కలిసి గ్రూప్ ఫోటో దిగారు. కస్తూర్బా పాఠశాలలో అభివృద్ధి పనులకు 50వేల రూపాయలు విరాళం అందించారు. ఆ తర్వాత కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గంలో 5గురుకుల జూనియర్ కళాశాలల్ని తీసుకొచ్చినట్లు చెప్పారు. అంతేకాకుండా అత్యాధునిక సౌకర్యాలు ఏర్పాటు చేశామని, ఈ కళాశాలల్లో చేరేందుకు విపరీతమైన పోటీ ఉందని అన్నారు. తమ వద్దకు వచ్చి ఫలానా కళాశాల, పాఠశాలలో చేరేందుకు సిఫార్సు చేయమని అడిగే పరిస్థితి వచ్చిందన్నారు. దీనికి ప్రధానమైన కారణం విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ తీసుకొచ్చిన మార్పులు అని అన్నారు. గతంలో పిల్లల చదువుకునే పుస్తకాలు, చివరికి బెల్టుల మీద కూడా జగన్ రెడ్డి బొమ్మ వేసుకున్నాడని విమర్శలు చేశారు. అందుకే అలాంటి వాటికి తావు లేకుండా సర్వేపల్లి రాధాకృష్ణ, డొక్కా సీతమ్మ వంటి గొప్ప వారి పేర్లతో పథకాలు అమలు చేస్తున్నారన్నారు. గతంలో కంటే నాణ్యమైన విద్యా కిట్లు అందజేస్తున్నారన్నారు. విద్యా సంస్థల్లో ఎక్కడా రాజకీయాలకు తావు లేకుండా మంత్రి నారా లోకేష్ చర్యలు తీసుకున్నారన్నారు. తల్లికి వందనం ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ అందుతోందని ఎమ్మెల్యే సునీత అన్నారు. ఈరోజు ఏ విద్యార్థి ఇంట చూసిన సంతోషం కనిపిస్తోందని ఏ తల్లిని అడిగినా ఆనందం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రూ.1.70కోట్లతో ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలలో, రూ.2.50 కోట్లతో కస్తూరీబా గాంధీ బాలికల గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్లు వివరించారు. అంతేకాకుండా ప్రతి విద్యా సంస్థలకు సోలార్ ఏర్పాటు చేశారని వేడి నీరు అందుతోందన్నారు. మరోవైపు పాఠశాలల్లో దొడ్డు బియ్యం స్థానంలో నాణ్యమైన సన్న బియ్యం అందిస్తున్నట్లు తెలిపారు. జూనియర్ కళాశాలలో కూడా మధ్యాహ్న భోజనం అమలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం ఇన్ని మంచి కార్యక్రమాలు చేసినప్పుడు విద్యార్థులు కూడా క్రమశిక్షణగా చదువుకొని ఉన్నత స్థానానికి వెళ్లాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.....

ఉత్తమ సర్పంచ్ అవార్డు అందుకున్న మల్లెల.జగదీష్

అంకుశం న్యూస్ వజ్రకరూర్ జూలై 26 : ఉత్తమ సర్పంచ్ అవార్డును వజ్రకరూరు మండల పరిధిలోని చాబాల గ్రామ సర్పంచ్ మల్లెల.జగదీష్ ఎన్నికయ్యారు.2026 సంవత్సరానికి గాను గ్రామాభివృద్ధిలో చురుకైన పాత్ర పోషించిన సర్పంచులకు బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో జాతీయ ఉత్తమ సర్పంచ్ అవార్డులను అందజేస్తున్నట్లు అకాడమీ సభ్యులు తెలిపారు. అందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి అనంతపురం జిల్లా వజ్రకరూరు మండలం చాబాల గ్రామానికి చెందిన మల్లెల జగదీష్ ను ఎన్నిక చేశారు. హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన భవనంలో ఆదివారం జరిగిన 19వ జాతీయ కాన్ఫరెన్స్ సమావేశంలో బహుజన సాహిత్య అకాడమీ వెస్ట్రన్ ఇండియా జాతీయ అధ్యక్షులు నల్లారి రాధాకృష్ణ చేతుల మీదుగా సర్పంచ్ మండల్ జగదీష్ ఉత్తమ సర్పంచి అవార్డును అందుకున్నారు.జగదీష్ కు ఉత్తమ సర్పంచ్ అవార్డు రావడంతో గ్రామస్తులు బంధువులు శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు.

అమెరికా డల్లాస్‌లో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలూరు సాంబశివారెడ్డికి ఘన స్వాగతం....

అంకుశం న్యూస్, అనంతపురం, జూలై : 26 జగనన్న నాయకత్వంపై ప్రవాస భారతీయుల పూర్తి విశ్వాసం.. పార్టీ బలోపేతానికి అండగా నిలవాలని పిలుపు వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ సంస్థాగత బలోపేతం లక్ష్యంగా అమెరికా పర్యటన చేపట్టిన వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉ ఎన్నారై వింగ్ గ్లోబల్ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డికి డల్లాస్‌లో ప్రవాస తెలుగు భారతీయులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ప్రవాస తెలుగు భారతీయులతో పార్టీ బలోపేతం, సంస్థాగత విస్తరణ, ప్రవాస భారతీయుల భాగస్వామ్యం, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆలూరు సాంబశివారెడ్డి మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రవాస తెలుగు భారతీయులు ఎల్లప్పుడూ జగనన్న నాయకత్వంపై అచంచల విశ్వాసంతో వైఎస్సార్‌సీపీకి అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. అదే స్ఫూర్తితో పార్టీ సిద్ధాంతాలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఆలూరు సాంబశివారెడ్డి పిలుపునిచ్చారు.

వైభవంగా ముగిసిన శ్రీ గోవిందరాజస్వామివారి జ్యేష్ఠాభిషేక మహోత్సవం

అంకుశం న్యూస్ తిరుపతి జూలై 26 తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో మూడు రోజుల పాటు శాస్త్రోక్తంగా నిర్వహించిన శ్రీ గోవిందరాజస్వామివారి జ్యేష్ఠాభిషేక మహోత్సవాలు ఆదివారం స్వామివారికి దివ్య కవచ సమర్పణతో ఘనంగా ముగిశాయి. ఉదయం సుప్రభాత సేవ అనంతరం స్వామివారిని మేల్కొలిపి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం స్వామివారి కవచాలను ఆలయ ప్రాంగణంలో మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా తీసుకువచ్చారు. తదుపరి శతకలశ స్నపనం, మహాశాంతి హోమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆ తర్వాత శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజస్వామివారి ఉత్సవమూర్తులను కల్యాణ మండపానికి వేంచేపు చేసి స్నపన తిరుమంజనం నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీరు, పసుపు, చందనంతో విశేష అభిషేకం చేపట్టారు. అనంతరం కవచ ప్రతిష్ఠ, అక్షతారోహణం నిర్వహించి బ్రహ్మఘోషల మధ్య ఆస్థానం జరిపారు. చివరగా స్వామివారు, అమ్మవార్లకు పవిత్ర కవచాలను సమర్పించి జ్యేష్ఠాభిషేక మహోత్సవాలను వైభవంగా ముగించారు. సాయంత్రం ఉభయ నాంచారులతో కలిసి శ్రీ గోవిందరాజస్వామివారు ఆలయ ప్రధాన వీధుల్లో విహరిస్తూ భక్తులకు దివ్య దర్శనం ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి, ఆలయ డిప్యూటీ ఈవో శ్రీమతి శాంతి, ఏఈవో నారాయణ చౌదరి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ధనంజయులు, ఆలయ అర్చకులు, అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

త్వరలో ఆప్కో ఎన్నికలు

-మొదటిపేజీ తరువాయి

శంకుస్థాపన చేయించారన్నారు. ప్రగడ కోటయ్య స్ఫూర్తితో అన్న ఎన్టీఆర్, సీఎం చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారననారు. ప్రజాబంధు కోటయ్య సేవలను భావి తరాలకు తెలియజేయాలన్న ఉద్దేశంతో ఆయన జయంతిని సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ రాష్ట్ర పండుగగా నిర్వహించేలా ఉత్తర్వులు జారీ చేశారన్నారు. త్వరలోనే చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించేలా చర్యలు చేపట్టామన్నారు. తరవాత ఆప్కో ఎన్నికలు నిర్వహించాలని ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. మంత్రి సవితను స్థానిక ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య, ఎమ్మెల్సీ పోతుల సునీత, రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా, కమిషనర్ రేఖారాణి, బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేషన్ చైర్మన్లు నందం అబద్ధయ్య, చిలకలపూడి పాపారావు, పలువురు ప్రజాప్రతినిధులు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు జి.ధనుంజయరావు, కూటమి నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో నేతన్నలు పాల్గొన్నారు.

మంత్రోచ్చారణల నడుమ శ్రీ కపిలేశ్వరస్వామివారి పవిత్రోత్సవాలకు ఘన శ్రీకారం

స్నపన తిరుమంజనం, కలశపూజ, హోమాలతో ఆలయంలో ఆధ్యాత్మిక శోభ

జూలై 28న మహాపూర్ణాహుతితో పవిత్రోత్సవాలకు పూర్ణాహుతి

అంకుశం న్యూస్ తిరుపతి జూలై 26 తిరుపతిలోని శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న వార్షిక పవిత్రోత్సవాలు ఆదివారం వైదిక మంత్రోచ్చారణలు, శైవాగమ సంప్రదాయాల నడుమ భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయం అంతా వేదఘోషలు, మంగళవాయిద్యాలు, శివనామస్మర ణలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. పంచమూర్తులకు విశేష స్నపన తిరుమంజనం ఉత్సవాల్లో భాగంగా ఉదయం పంచమూర్తులైన శ్రీ కపిలేశ్వరస్వామివారు, శ్రీ కామాక్షి అమ్మవారు, శ్రీ విఘ్నేశ్వరస్వామివారు, శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారు, శ్రీ చండికేశ్వరస్వామివారి ఉత్సవమూర్తులకు పాలు, పెరుగు, తేనె, పసుపు, గంధం, సుగంధ ద్రవ్యాలతో శాస్త్రోక్తంగా విశేష స్నపన తిరుమంజనం నిర్వహించారు. వేదఘోష, మంగళవాయిద్యాల నడుమ జరిగిన ఈ దివ్యాభిషేకాన్ని తిలకించిన భక్తులు పరమశివుని కృపాకటాక్షాలను పొందుతూ భక్తి పారవశ్యంలో మునిగిపోయారు.

కలశపూజ, హోమం, పవిత్ర ప్రతిష్ఠ

సాయంత్రం కలశపూజ, హోమం, పవిత్ర ప్రతిష్ఠ కార్యక్రమాలను శైవాగమ శాస్త్రోక్త విధానాల ప్రకారం ఘనంగా నిర్వహించనున్నారు.

27న గ్రంథి పవిత్ర సమర్పణ 28న మహాపూర్ణాహుతి

పవిత్రోత్సవాల్లో భాగంగా జూలై 27న గ్రంథి పవిత్ర సమర్పణ, జూలై 28న మహాపూర్ణాహుతి నిర్వహించి శాస్త్రోక్తంగా ఉత్సవాలను ముగించనున్నారు. ఆలయ పవిత్రత, లోకక్షేమమే పవిత్రోత్సవాల లక్ష్యం ఆలయంలో ఏడాది పొడవునా నిర్వహించే నిత్యార్చనలు, ఉత్సవాలు, ప్రత్యేక కైంకర్యాల్లో తెలిసీ తెలియక సంభవించిన దోషాలకు ప్రాయశ్చిత్తంగా, ఆలయ పవిత్రత, ఆధ్యాత్మిక వైభవం మరింత వృద్ధి చెందాలని, లోకక్షేమం, భక్తుల సర్వమంగళాలు సిద్ధించాలని సంకల్పిస్తూ శైవాగమ శాస్త్రోక్త విధానాల ప్రకారం పవిత్రోత్సవాలను నిర్వహించడం ఆనవాయితీ. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ, ఆలయ అర్చకులు, అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పి.జి.ఆర్.ఎస్ పై క్యూ.ఆర్ కోడ్ ద్వారా స్పందన తెలియజేయండి

అనంత జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ విజ్ఞప్తి

అంకుశం న్యూస్అనంతపురము జూలై 26 : లిప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్)పై ప్రజలు తమ స్పందన తెలియజేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికను మరింత పారదర్శకత, జవాబుదారీతనం దిశగాను, నిరంతర అభిప్రాయ సేకరణ చేసి పౌరుల సంతృప్తిని మెరుగుపరచడం, వ్యవస్థను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. పి.జి.ఆర్.ఎస్ కేంద్రాలను సందర్శించే పౌరుల నుండి అభిప్రాయాన్ని సేకరించేందుకు జిల్లా, మండల స్థాయి పి.జి.ఆర్.ఎస్ కేంద్రాలలో, వివిధ మాధ్యమాల్లో ప్రజల అభిప్రాయ సేకరణకు క్యూ.ఆర్ కోడ్‌ను ప్రదర్శించాలని నిర్ణయించడం జరిగిందని చెప్పారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లా, మండల స్థాయి పి.జి.ఆర్.ఎస్ కేంద్రాల ప్రవేశ, నిష్క్రమణ ప్రాంతాలలో క్యూ.ఆర్ కోడ్ ప్రముఖంగా ప్రదర్శించాలని ఆదేశించారు. క్యూ.ఆర్ కోడ్‌ను స్పష్టంగా, కంటికి కనిపించే పరిమాణంలో ముద్రించి, ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండే ప్రాంతాలలో ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. పౌరులు పి.జి.ఆర్.ఎస్ సేవలను పొందిన వెంటనే తమ మొబైల్ ఫోన్‌ల ద్వారా క్యూ.ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తమ అభిప్రాయాన్ని సమర్పించవచ్చని చెప్పారు. ఎక్కువ సంఖ్యలో పౌరులు భాగస్వామ్యం అయ్యే విధంగా నోటీసు బోర్డులు, హెల్ప్ డెస్క్‌లు, ఫిర్యాదుల కౌంటర్లు, తదితర ప్రదేశాల్లో పెట్టాలని సూచించారు.క్యూ.ఆర్ కోడ్ వలన ప్రజల స్పందన అధికారిక పి.జి.ఆర్.ఎస్ పోర్టల్ ప్రజూం://జూస్రతీం.ఖజూ.స్రశీజ.ఱఅ/ఽశీఎవ/ఱ=+తీఱవఱుఅఎవ ఖీవవఽఱుఖుఎఽ కు చేరుతుందని అన్నారు.లిఆర్జీల స్థితిగతులు తెలుసుకొనుటకు టోల్ ఫ్రీ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు. పి.జి.ఆర్.ఎస్ ను వినియోగించుకోవాలని, తమ అభిప్రాయాలను తెలియజేస్తూ మరింత మెరుగైన సేవలు అందించుటకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.లిప్రతీ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోను, మండల కార్యాలయాల్లోనూ నిర్వహించే పి.జి.ఆర్.ఎస్ లో అర్జీలు అందించండి, వాటిపై మీ స్పందన క్యూ.ఆర్ కోడ్ ద్వారా తెలియజేయండి అని కోరారు.

శభాష్ అనంత పోలీస్

తప్పిపోయిన మహిళను 24 గంటల్లోనే గుర్తించిన పోలీసులు

సిసిటివి 360' ద్వారా ఆచూకీ లభ్యం

కుటుంబ సభ్యులకు క్షేమంగా అప్పగింత

పెద్దపప్పూరు పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్

అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం జూలై 26 అనంతపురం జిల్లా పోలీసులు మరోసారి తప్పిపోయిన మహిళను 24 గంటల్లో గుర్తించి వారి కుటుంబ సభ్యులకి అప్పచెప్పారు అనంతపురం జిల్లా పోలీసులు చూపిన చొరవను జిల్లా ప్రజలు పోలీస్ శాఖను అభినందిస్తూ శభాష్ అనంత పోలీస్ అంటూ కీర్తిస్తున్నారు ఇంటి నుంచి వెళ్ళిపోయి కనిపించకుండా పోయిన ఓ మహిళ ఆచూకీని పోలీసులు 'సిసిటివి 360' అప్లికేషన్ సాంకేతికత సహాయంతో కేవలం 24 గంటల్లోనే కనుగొని, కుటుంబ సభ్యులకు క్షేమంగా అప్పగించారు. పెద్దపప్పూరు ఎస్సై చంద్రశేఖర్ రెడ్డి సమాచారం మేరకు... పెద్దపప్పూరు మండలం ముచ్చుకోట గ్రామానికి చెందిన గాలి విజయలక్ష్మి (52) ఈ నెల 24న సాయంత్రం 6:30 గంటల సమయంలో ఇంటి నుంచి ఎవరికీ చెప్పకుండా వెళ్ళిపోయారు. కుటుంబ సభ్యులు చుట్టుపక్కల ప్రాంతాలు, బంధువుల ఇళ్లల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో 25న సాయంత్రం 5:30 గంటలకు పెద్దపప్పూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు 'ఉమెన్ మిస్సింగ్' (జతీ. చీశీ 43/2026) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.?ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతనంగా అందుబాటులోకి తెచ్చిన 'సిసిటివి 360' (జజుఎ 360) అప్లికేషన్ ద్వారా సదరు మహిళ కదిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఆవరణలో 25న ఉదయం 8:40 గంటలకు సంచరిస్తున్నట్లు సిసిటివి ఫుటేజీ ద్వారా గుర్తించారు. వెంటనే స్పందించిన పోలీసులు కదిరి వెళ్లి, ఆలయ పరిసర ప్రాంతాల్లో గాలించి ఆమెను సురక్షితంగా స్వాధీనం చేసుకున్నారు. అనంతరం విజయలక్ష్మిని ఆమె కుటుంబ సభ్యులకు అప్పగించడంతో వారు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

'పరిరక్షణ నిల్వ' ప్రాంతంగా కొండకర్ల ఆవ

టూరిజం అభివృద్ధి అవకాశాలు పరిశీలించాలని డిప్యూటీ సీఎం పవన్ ఆదేశం

చిత్తడి నేలల గుర్తింపు ప్రక్రియ వేగవంతం చేయాలి

సుప్రీం కోర్టు ఆదేశాలకు అనుగుణంగా పరిరక్షణ చర్యలు

(అంకుశం, అమరావతి, జూలై 26): రాష్ట్రవ్యాప్తంగా చిత్తడి నేలల గుర్తింపు, పరిరక్షణ చర్యలను వేగవంతం చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ--పర్యావరణ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారు. సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా చిత్తడి నేలల సంరక్షణను బాధ్యతగా స్వీకరించి, వాటి పరిరక్షణకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలని అధికారులకు సూచించారు. అనకాపల్లి జిల్లాలోని కొండకర్ల ఆవను 'పరిరక్షణ నిల్వ' (కన్జర్వేషన్ రిజర్వ్) ప్రాంతంగా గుర్తించే ప్రక్రియలో ముందడుగు వేసినట్టు పేర్కొన్నారు. జీవ వైవిధ్యానికి నిలయమైన కొండకర్ల ఆవను సమగ్రంగా సర్వే చేసి, అక్కడ ఎకో--టూరిజం అభివద్ధికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని సూచించారు. వన్యప్రాణి సంరక్షణ చట్టం, 1972 ప్రకారం కొండకర్ల ఆవ చిత్తడి నేలను కన్జర్వేషన్ రిజర్వ్‌గా ప్రకటించేందుకు అవసరమైన నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ జారీ చేసేందుకు ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది. అటవీశాఖ ప్రతిపాదనలకు జలవనరుల శాఖ కూడా ఆమోదం తెలిపింది. సాగునీరు, జలాశయ నిర్వహణ, హైడ్రాలిక్ వ్యవస్థలు మరియు ఇతర ప్రజాప్రయోజన కార్యక్రమాలకు ఎటువంటి భంగం కలగకుండా తగిన రక్షణ చర్యలతో ఈ అనుమతి మంజూరైంది. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "శాస్త్రీయ అధ్యయనాలు, క్షేత్రస్థాయి పరిశీలనల ఆధారంగా రాష్ట్రంలో 950 చిత్తడి నేలలను గుర్తించాం. వాటిని నోటిపై చేయాల్సిన అవసరం ఉంది. తొలి దశలో 16 చిత్తడి నేలల నోటిఫికేషన్ అనుమతుల ప్రక్రియ తుది దశలో ఉంది. చిత్తడి నేలలు అద్భుతమైన జీవ వైవిధ్యానికి నిలయాలని, వాటి పరిరక్షణ ద్వారా భూగర్భ జలాల పునరుద్ధరణ, వరదల నియంత్రణ, జల భద్రత, వాతావరణ మార్పుల ప్రభావాల తగ్గింపు సాధ్యమవుతుంది. అలాగే స్థానిక ప్రజల జీవనోపాధుల మెరుగుదలకు కూడా ఇవి దోహదపడతాయి. అందువల్ల చిత్తడి నేలల పరిరక్షణను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత అంశంగా పరిగణిస్తోంది. అర్హత కలిగిన అన్ని చిత్తడి నేలలను నోటిఫై చేసే ప్రక్రియను సంబంధిత శాఖల సమన్వయంతో వేగవంతం చేయాలి. సంయుక్త సర్వేలు పూర్తి చేసి, చట్టపరమైన అనుమతులను నిర్దిష్ట కాలవ్యవధిలో పొందాలి. అదే సమయంలో ప్రజా ప్రయోజన కార్యకలాపాలకు ఎటువంటి అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలి. చిత్తడి నేలలపై జరుగుతున్న ఆక్రమణలు, విధ్వంసక చర్యల పట్ల కఠినంగా వ్యవహరించాలి. కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో చిత్తడి నేలల పరిరక్షణ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తోంది. కొండకర్ల ఆవ అనేక రకాల వలస మరియు స్థానిక పక్షులకు ఆవాసంగా నిలుస్తోంది. జలవనరుల శాఖ సమన్వయంతో ఎకో--టూరిజం అభివద్ధికి ఉన్న అవకాశాలను అధ్యయనం చేసి, స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు రూపొందించాల"ని అటవీశాఖ అధికారులకు దిశానిర్దేశం చేశారు.

డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరపాలి

విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలి

జగన్ హయాంలో గాడిలో పడిన విద్యా వ్యవస్థను కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేసింది

మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

అంకుశం న్యూస్ ఉరవకొండ జూలై 26 : రాష్ట్రంలో నిర్వహించిన డీఎస్సీ పరీక్షల్లో చోటుచేసుకున్నట్లు ఆరోపణలు వస్తున్న అక్రమాలపై సీబీఐతో సమగ్ర విచారణ జరిపించాలని వైఎస్సార్‌సీపీ ఉరవకొండ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి డిమాండ్ చేశారు.డీఎస్సీ పరీక్షల నిర్వహణలో జరిగిన ప్రతి అంశాన్ని నిష్పక్షపాతంగా దర్యాప్తు చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.నీట్ పరీక్షల అక్రమాల నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేశారని గుర్తు చేసిన ఆయన రాష్ట్రంలో డీఎస్సీ పరీక్షలపై తీవ్ర ఆరోపణలు, అభ్యర్థుల నుంచి అనేక ఫిర్యాదులు వచ్చినప్పటికీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఎందుకు అదే నైతిక బాధ్యత తీసుకోవడం లేదని ప్రశ్నించారు.డీఎస్సీ పరీక్షలపై నెలకొన్న అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి హయాంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి అనేక సంస్కరణలు తీసుకొచ్చారని విశ్వేశ్వరరెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాడు -- నేడు,అమ్మ ఒడి,విద్యా దీవెన,వసతి దీవెన,ఇంగ్లిష్ మీడియం, డిజిటల్ బోధన, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి పలు కార్యక్రమాలతో ప్రభుత్వ విద్యకు కొత్త ఊపు తీసుకొచ్చారని అన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు,నిరుద్యోగ యువత ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని విద్యా, ఉద్యోగ రంగాల్లో అనేక సంస్కరణలు అమలు చేసి వ్యవస్థను గాడిలో పెట్టారని పేర్కొన్నారు.అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ సంస్కరణలను కొనసాగించకుండా పక్కన పెట్టిందని,విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిందని ఆయన ఆరోపించారు.విద్యా శాఖలో పరిపాలనా వైఫల్యాలు పెరిగాయని, పరీక్షల నిర్వహణలో పారదర్శకత లోపించిందని, దీంతో విద్యార్థులు,నిరుద్యోగుల్లో తీవ్ర ఆందోళన నెలకొన్నదని విమర్శించారు.డీఎస్సీ పరీక్షల నిర్వహణలో జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుండా కాలయాపన చేస్తోందని ఆయన అన్నారు.లక్షలాది మంది నిరుద్యోగ యువత భవిష్యత్తుకు సంబంధించిన పరీక్షల్లో చిన్న అనుమానానికీ తావు ఉండకూడదని అందుకే ఈ వ్యవహారంపై సీబీఐతో సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సీబీఐ దర్యాప్తు ద్వారానే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని తప్పు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే డీఎస్సీ పరీక్షల నిర్వహణకు సంబంధించిన అన్ని వివరాలపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేసి ప్రజల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థులు, నిరుద్యోగ యువత భవిష్యత్తుతో ప్రభుత్వం రాజకీయాలు చేయకుండా పారదర్శకంగా వ్యవహరించాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలతో కలిసి వైఎస్సార్‌సీపీ ఆందోళనలను మరింత ఉధృతం చేస్తుందని మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి హెచ్చరించారు.

అనంతలో జులై 27న కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక,

సోమవారం ఉదయం 9:00 నుండి పిజిఆర్ఎస్ నిర్వహణ..

జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..

అంకుశం న్యూస్అనంతపురం, జులై 26 : మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి వీవవనశీయిఎ.ఖజూ.స్త్రశీజ.అఅ (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ పరిధిలోని అన్ని ఫిర్యాదుల పరిష్కార అధికారుల కార్యాలయాలలో "మీకోసం టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100" అనే బ్యానర్‌ను ఏర్పాటు చేయాలన్నారు.

జులై 27వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహణ :

జులై 27వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9:00 నుండి నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. సోమవారం ఉదయం 9:00 నుండి పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ డేను నిర్వహించడం జరుగుతుందన్నారు.లి

– ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్స్‌అప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సోమవారం ఉదయం 9:00 నుండి పూర్తి అయ్యే వరకు డివిజన్, మండల మరియు ఎస్.జి.ఎస్.డబ్ల్యూ స్థాయిలలో పి.జి.ఆర్.ఎస్. గ్రీవెన్స్ డేను నిర్వహించాలని ఆర్.డి.ఓలు, తహసీల్దార్లు మరియు పి.డి.ఓలకు సూచించడమైనది.

నారాయణగిరి శ్రీవారి పాదాల చెంత వేడుకగా ఛత్రస్థాపనోత్సవం

అంకుశం న్యూస్ తిరుమల జూలై 26 తిరుమలలోని నారాయణగిరి శ్రీవారి పాదాల చెంత ఆదివారం ఛత్రస్థాపనోత్సవం వేడుకగా జరిగింది. ఈ సందర్భంగా శ్రీవారి పాదాల వద్ద టిటిడి అర్చక బృందం ప్రత్యేకంగా అలంకరించిన గొడుగును ప్రతిష్టించారు. ముందుగా తిరుమల శ్రీవారి ఆలయంలో రెండో గంట తర్వాత పూజ సామగ్రి, పుష్పాలు, నైవేద్యం, గొడుగుతో మంగళవాయిద్యాల నడుమ ఆలయ మాడ వీధుల గుండా మేదరమిట్టకు చేరుకున్నారు. అక్కడి నుండి నారాయణగిరికి విచ్చేశారు. ముందుగా శ్రీవారి పాదాలకు తిరుమంజనం చేపట్టారు. అలంకారం, పూజ చేసి నైవేద్యం సమర్పించారు. వేదపారాయణదారులు ప్రబంధ శాత్తుమొర నిర్వహించారు. ఆ తరువాత భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. తిరుమల ఏడుకొండల్లో అత్యంత ఎత్తయిన నారాయణగిరి శిఖరంపై కలియుగంలో శ్రీవేంకటేశ్వరస్వామివారు మొదటగా కాలు మోపినట్టు పురాణాల ద్వారా తెలుస్తోంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ద్వాదశి నాడు ఛత్రస్థాపనోత్సవం నిర్వహించారు. ఈ ఉత్సవానికి మరో నమ్మకం కూడా ఉంది. సాధారణంగా ఈ కాలంలో గాలులు ఎక్కువగా వీస్తాయి. నారాయణగిరి శిఖరం ఎక్కువ ఎత్తులో ఉండడంతో మరింత ఎక్కువగా గాలులు వీస్తాయి. ఈ గాలుల నుంచి ఉపశమనం కల్పించాలని వాయుదేవుని ప్రార్థిస్తూ ఇక్కడ గొడుగును ప్రతిష్టిస్తారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ అధికారులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

సింహాచలంలో ఘనంగా శ్రీకాంత కృష్ణమాచార్యుల సంకీర్తన 781 వ జయంతి ఉత్సవం.

భక్తిశ్రద్ధలతో పాల్గొన్న ఈఓ జల్లేపల్లి వెంకట్రావు దంపతులు.

అంకుశం న్యూస్ విశాఖపట్నంసింహాచలం, జూలై 26, 2026: సింహాచల శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామివారి దేవస్థానంలో శ్రీకాంత కృష్ణమాచార్యుల వారి జయంతి మహోత్సవాన్ని ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ కార్యనిర్వహ ణాధికారి శ్రీ జల్లేపల్లి వెంకట్రావు దంపతులు ప్రత్యేకంగా పాల్గొని శ్రీకాంత కృష్ణమాచార్యుల విగ్రహానికి దీపారాధన, పుష్పమాల సమర్పణ, పాదార్చన కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి సన్నిధిలో అన్నమయ్య, భద్రాద్రి రామచంద్రుని సన్నిధిలో గోపన్న వలె, సింహగిరి నరహరి సన్నిధిలో కృష్ణమా చార్యులు 'సంకీర్తనాచార్యులు'గా వెలుగొం దారని వక్తలు పేర్కొన్నారు. అక్షరజ్ఞానం లేకపోయినా నరహరి కృపాకటాక్షంతో వేదశాస్త్ర, పురాణ, ఇతిహాస జ్ఞానాన్ని సంపాదించి, స్వామివారి ఆజ్ఞతో చాతుర్లక్ష సంకీర్తనలు రచించి నరహరిని వాక్పూజలతో అర్చించిన మహాభక్తుడిగా కృష్ణమాచార్యుల సేవలను స్మరించుకున్నారు. అనంతరం "కృష్ణమయ్య జీవితం -- వైభవం" అనే అంశంపై ఆలయ స్థానాచార్యులు డాక్టర్ టి.పి. రాజగోపాల్, ప్రధానార్చకులు శ్రీనివాస్ ఆచార్యులు, వేదపండితులు, అధ్యాపకులు ప్రత్యేక ప్రవచనాలు అందించారు. అర్చకబృందం, వేదపండితులు, అధ్యాపకులు సమిష్టిగా సంకీర్తన గానం చేయడంతో సింహగిరి ప్రాంగణం హరినామస్మరణతో మారుమ్రోగింది. ఈ కార్యక్రమం ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీ జల్లేపల్లి వెంకట్రావు వారి ఆదేశాల మేరకు, సహాయక కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వరరావు పర్యవేక్షణలో నిర్వహించబడింది. కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారి జి.వి.ఎస్.కె. ప్రసాద్, ఆలయ ప్రధానార్చకులు శ్రీనివాస్ ఆచార్యులు, సీతారామాచార్యులు అర్చకబృందం, వేదపండితులు, అధ్యాపకులు, భక్తులు, విశిష్ట అతిథులు పాల్గొన్నారు. శ్రీకాంత కృష్ణమాచార్యుల జీవన వైభవం భక్తి, సంకీర్తన, వైదిక జ్ఞాన సంపదల సమ్మేళనంగా భవిష్యత్ తరాలకు ఆధ్యాత్మిక మార్గదర్శక కాంతిగా నిలుస్తుందని వక్తలు పేర్కొన్నారు.

పుట్టపర్తిలోరేపు 27 న రేవెన్యు భవన్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

అర్జీల పరిష్కార సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100 కు ఫోన్ చేసి సంప్రదించవచ్చు

జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్

అంకుశం న్యూస్ పుట్టపర్తి,జూలై 26: శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి రైల్వే స్టేషన్ సమీపంలో గల రెవెన్యూ భవన్ (ఎస్.ఆర్. శంకరన్ హాల్) లో ఈనెల 27వ తేదీన రేపు జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించబడుతుంది.ప్రజలు ఈ మార్పును గమనించి సంబంధిత వేదికకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ కోరారు. ఈ నెల 27న సోమవారం ఉదయం శ్రీ సత్యసాయి పుట్టపర్తి జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ దరఖాస్తులను జిల్లా రేవెన్యు భవన్కు వచ్చే అవసరం లేకుండా "ఎవవనశీయిఎ.ఖజూ.స్త్రశీజ.అఅ" లో ఆన్లైన్ ద్వారా కూడా సమర్పించవచ్చునన్నారు. దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో ప్రస్తుత సమాచారం ఆన్లైన్లో తెలుస్తుందని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ను సంప్రదించి తెలుసుకోవచ్చన్నారు. అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత మండల, డివిజన్, మున్సిపాలిటీలలో అధికారులకు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. మండల, డివిజన్ స్థాయిలలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు. రేవెన్యు భవన్లో జరిగే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి జిల్లా అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ నెల 30వ తేదీన నిర్వహించనున్న "చలో న్యామద్దల" నిరసన కార్యక్రమానికి సభా ప్రాంగణం పరిశీలన చేస్తున్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి...

అంకుశం న్యూస్, అనంతపురం, జూలై : 26 ఈ నెల 30వ తేదీన నిర్వహించనున్న చలో మీ ముద్దుల నిరసన కార్యక్రమానికి సంబంధించి చేపట్టనున్న పాదయాత్ర మార్గం, సభా ప్రాంగణం స్థలాన్ని రాప్తాడు మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అవసరమైన ఏర్పాట్లపై నాయకులకు పలు సూచనలు చేస్తూ, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని రాయలసీమ నీటి హక్కుల పరిరక్షణకు తమ మద్దతు తెలియజేయాలని వైసీపీ కార్యకర్తలకు తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు...

నేడు ఏకాదశి పర్వదినం సందర్భంగా రామలింగేశ్వరుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు..

అంకుశం న్యూస్, కళ్యాణదుర్గం, జూలై : 26 తొలి ఏకాదశి పర్వదినాన్ని పురష్కరించుకుని యాటకల్లు గ్రామంలో వెలసిన కుణే రామలింగేశ్వరుడుకి 7 శౌరీల అన్నదమ్ముల ఆధ్వర్యంలో జరుగుతున్న వేడుకకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు హాజరై రామలింగేశ్వరుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు..నేడు ఏకాదశి పర్వదినం సందర్భంగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కి యాటకల్లు టీడీపీ నాయకులు, 7 శౌరీల అన్నదమ్ములు ఘజమాలతో, పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు..ముందుగా మహర్షి వాల్మీకి విగ్రహానికి పూలమాల వేసి ఆలయానికి చేరుకున్నారు..అనంతరం స్వామి వారి దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించగ, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ని ఘనంగా సన్మానించి, స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు.ఆలయం పక్కనే నూతనంగా నిర్మిస్తున్న కళ్యాణమంటపాన్ని పరిశీలించారు.ఎన్నికల ముందు తన స్వంత నిధులు 15 లక్షల రూపాయలు అందించడమే కాకుండా, ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అనంతపురం ఎంపీ అంభికా లక్ష్మీనారాయణతో మాట్లాడి ఎంపీ నిధులు 25 లక్షల రూపాయలు అందించగా భవనం పూర్తయిందని, ఇంకా బల్బులు, ఫ్యాన్లు, డోర్లు చేయించాల్సి ఉందని తెలుసుకుని ఎదో ఒక రకంగా వాటిని కూడా ఏర్పాటు చేస్తామని, కళ్యాణమంటపంలో వదువరుల గదులు, భోజన శాల బాత్రుములు అన్ని హన్గులతో పూర్తి చేసి వివాహాలు, ఇతర శుభకార్యాలు ఇక్కడే జరిగేలా చూస్తామని తెలిపారు..ఆలయానికి విచ్చేసిన భక్తుల మధ్య కూర్చుని అందరిని పలకరించి వారితో పాటు కలసి అన్నప్రసాదం స్వీకరించారు ఎమ్మెల్యే సురేంద్రబాబు.